
సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం । 27 । ఏప్రిల్ । 2024



సోమశిలలో 8.28 టీఎంసీలు
సోమశిల: సోమశిల జలాశయంలో శుక్ర వారం సాయంత్రానికి 8.28 టీఎంసీల నీరు నిల్వ ఉంది. వివిధ కాలువలకు 230 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10గ్రాములు)	రూ.74,990
22 క్యారెట్లు ఆర్నమెంట్ (1 గ్రా)	రూ.6,698
3శాతం జీఎస్టీతో	రూ.6,899
నవర (8గ్రాములు)	రూ.55,192



మహిళను బలిగొన్న ప్రమాదం
రోడ్డు ప్రమాదంలో మహిళ మరణించారు. మనుబోలు బైపాస్‌రోడ్డులోని యాచవరం క్రాస్‌రోడ్డు వద్ద ఈ ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. 8లో

న్యూస్‌రీల్

నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించండి



మాట్లాడుతున్న అశోక్ దూబే

నెల్లూరు(క్రైమ్): ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా నిష్పక్షపాతంతో విధులు నిర్వర్తించాలని జిల్లా పోలీస్ పరిశీలకుడు అశోక్ దూబే ఆదేశించారు. ఎన్నికల నిర్వహణపై నగరంలోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్, ఎస్‌ఈబీ అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఎస్పీ ఆరిఫ్ హఫీజ్‌తో కలిసి శుక్రవారం ఆయన నిర్వహించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, చేపడుతున్న భద్రత చర్యలు, తనిఖీలు, బైండోవర్లు, ఆయుధాల డిపాజిట్, చెక్‌పోస్ట్ తదితరాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎస్పీ వివరించారు. ఈ సందర్భంగా అశోక్ దూబే మాట్లాడారు. ఎంసీసీ నిబంధనలను పాటిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని సూచించారు. ప్రముఖుల పర్యటన సమయాల్లో తగిన భద్రత ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఎన్నికల విధులకు కేంద్ర సాయుధ బలగాలను పూర్తి స్థాయిలో కేటాయించాలన్నారు, అదనపు బలగాలను రిజర్వ్‌లో ఉంచాలని, ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే వారిని వినియోగించుకోవాలని కోరారు. ఈవీఎంల తరలింపు, భద్రత విషయాలు, సిబ్బంది సదుపాయాలు తదితరాలపై పలు సూచనలు చేశారు. ఎన్నికల సందర్భంగా జిల్లాలో చేపడుతున్న చర్యలు బాగున్నాయని, ఇదే పంథాను కొనసాగించాలని సూచించారు.

సందేహాలను నివృత్తి చేసుకోండి

ఎన్నికలకు సంబంధించి ఎలాంటి సందేహాలున్నా నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లోని అతిథిగృహంలో ఉదయం 10.30 నుంచి 11.30 వరకు అందుబాటులో ఉంటానని చెప్పారు. అత్యవసర వేళల్లో 75696 186585 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఏఆర్ ఏఎస్పీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రూ.10.7 లక్షల సీజ్

చేజర్ల: ఎలాంటి రసీదుల్లేకుండా తరలిస్తున్న రూ.10,70,400 నగదును పోలీసులు సీజ్ చేశారు. ఆదూరుపల్లిలోని చేజర్ల క్రాస్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌లో తనిఖీలను చేపట్టారు. ఈ క్రమంలో గొర్రెల వ్యాపారం చేసుకొని తిరిగొస్తున్న టాటా మ్యాజిక్, టాటా ఏస్ వాహనాలను ఆపారు. మొత్తం ఐదు వాహనాల్లో పైమేర నగదును కనుగొన్నారు. ఎలాంటి పత్రాల్లేకపోవడంతో ఈ మొత్తాన్ని సీజ్ చేశారు. తగు పత్రాల్లేకుండా నగదును తరలిస్తే సీజ్ చేస్తామని ఎస్సై ప్రభాకర్ తెలిపారు.

గుర్తింపు పొందిన ఆస్పత్రుల్లోనే సరోగసి

నెల్లూరు(అర్బన్): వివిధ పద్ధతులు ఆచరించినా సంతానం కలగక బాధపడుతున్న దంపతులు సరోగసి విధానంలో పొందాలనుకుంటే ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆస్పత్రులనే సంప్రదించాలని డీఎంహెచ్‌ఓ పెంచలయ్య సూచించారు. సరోగసి కోసం దరఖాస్తు చేసుకున్న దంపతుల అర్జీలను సంతపేటలోని తన కార్యాలయంలో డీఎంహెచ్‌ఓ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సరోగసి విధానంలో దళారుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఏమైనా సందేహాలుంటే తమ కార్యాలయం లేదా గుర్తింపు పొందిన ఆస్పత్రులను సంప్రదించాలని సూచించారు. సరోగసి జిల్లా కమిటీ సభ్యులు, జీజీహెచ్ గైనకాలజీ హెచ్‌ఓడీ డాక్టర్ గీతాలక్ష్మి, పీడియాట్రీషియన్ సర్దార్ సుల్తానా, డెమో అధికారి శ్రీనివాసరావు, డిప్యూటీ డెమో అధికారి కనకరత్నం తదితరులు పాల్గొన్నారు.

ప్రలోభాలతో బరితెగింపు

అడ్డంగా దొరికిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ఇప్పటికే ఐదుసార్లు ఓటమిపాలై.. తాజాగా జరగనున్న ఎన్నికల్లో సర్వేపల్లిలో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి మరోసారి పరాభవం తప్పదనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ తరుణంలో ఏమి చేయాలో పాలుపోక ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే వికృత క్రీడకు ఆయన తెరలేపారు. ఓటర్లకు డబ్బు పంచుతూ అడ్డంగా ఆయన దొరికారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టినా, కేసు నమోదు చేసే అంశంలో అధికారులు మీనమేషాలను లెక్కిస్తున్నారు. దీనిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఫిర్యాదు చేసినా వారు స్పందించకపోవడం విమర్శలకు తావిస్తోంది.

- గిరిజన కాలనీల్లో బహిరంగంగా నగదు పంపిణీ
- ఓటుకు నోటు పంచుతున్న వీడియో వైరల్
- కేసు నమోదు చేయని అధికారులు

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: ఎన్నికల ప్రచారాల్లో భాగంగా గ్రామాలకు వెళ్తూ ఓటర్లకు నోట్లు పంచుతూ ఓట్లను రాబట్టుకునే పనిలో టీడీపీ సర్వేపల్లి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నిమగ్నమయ్యారు. ఈ వ్యవహారాన్ని ధ్రువీకరించే వీడియో విడుదలై సోషల్ మీడియాలో వైరలైంది. ఈ క్రమంలో ఆయనపై చర్యలు చేపట్టాలని కోరుతూ ఎన్నికల కమిషన్‌కు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఫిర్యాదు చేసినా, నేటికీ అధికారులు స్పందించకపోవడం గమనార్హం.

వెంటాడుతున్న ఓటమి భయం

సర్వేపల్లిలో టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పరిస్థితి దారుణంగా మారింది. పలుమార్లు ప్రజల తిరస్కరణకు గురైన ఆయనకు మరోసారి టికెట్‌ను గత్యంతరం లేక టీడీపీ కేటాయించింది. ఎన్నికల ప్రచారాలకు వెళ్తున్న ఆయనపై ప్రజాగ్రహం వెల్లువెత్తుతోంది. వారిని ఆకట్టుకునేందుకు ఆయన ఎన్ని రకాలుగా యత్నిస్తున్నా, ఆశించిన స్థాయిలో ఫలితం కానరావడంలేదు. మరోవైపు ఎన్నికల ప్రచారానికి ఖర్చు పెట్టే అంశంలో ఆ పార్టీ నేతలు చేతులెత్తేశారు. ఈ తరుణంలో తాను ప్రచారానికి వెళ్లే గ్రామంలోని నేతలకు రూ.50 వేల వంతున సోమిరెడ్డి పంపిణీ చేస్తున్నారు. తీరా ప్రచార సమయానికి స్థానికులు ముఖం చాటేస్తుండటంతో ఏమి చేయాలో పాలుపోక ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే వికృత చేష్టకు ఆయన శ్రీకారం చుట్టారు.

నామమాత్రపు విచారణ

సోమిరెడ్డి వీడియో విడుదలైన క్రమంలో ఎన్నికల కమిషన్‌కు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఫిర్యాదు చేశారు. విచారణ జరిపి చర్యలు చేపట్టాలని ఆదేశించినా, స్థానిక అధికారులు తూతూమంత్రంగా జరిపి చేతులు దులుపుకొన్నారు. డబ్బులను సోమిరెడ్డి పంచుతున్నారనే అంశం వీడియోలో స్పష్టంగా కనిపించినా, అధికారులు చర్యలు చేపట్టకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది.



చెర్లోపల్లి గిరిజన కాలనీలో నోట్లు పంచుతున్న సోమిరెడ్డి

అనుచరులే వీడియో తీసి.. ఆపై వైరల్ చేసి



పొదలకూరు మండలం చెర్లోపల్లిలో ప్రచారం నిమిత్తం సోమిరెడ్డి ఇటీవల వెళ్లారు. స్థానిక గిరిజన కాలనీలో ప్రచారం చేయగా, ప్రజలు ఏ మాత్రం పట్టించుకోలేదు. ఈ తరుణంలో స్థానికులను పిలిచి నోట్లు పంచి.. తనకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ వ్యవహారాన్ని ఆయన అనుచరులే వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి ఓటుకు నోటును పంపిణీ చేస్తున్న వీడియో వైరలైంది.

హుందాగా కాకాణి

తాను చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ.. ప్రచారంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ముందుకెళ్తున్నారు. ఓటర్లకు నగదు పంచుతూ సోమిరెడ్డి అడ్డంగా దొరికినా, ఆయన పల్లెత్తు మాట అనకుండా తనదైన శైలిలో ఓటర్లకు చేరువవుతున్నారు. సోమిరెడ్డిపై చర్యలు చేపట్టకపోయినా, దాన్ని పెద్దది చేయాలనే లక్ష్యంతో సమావేశాలు పెట్టలేదు. సోమిరెడ్డి తరహాలో ప్రతి విషయాన్ని రాజకీయం చేసే నైజం తనది కాదని స్పష్టం చేశారు. ఎక్కడో మద్యం దొరికితే అదీ తన తప్పేననే రీతిలో చిల్లర రాజకీయాలు చేసే సోమిరెడ్డి తత్వం తనది కాదని కాకాణి తెలిపారు. రాజకీయాలను హుందాగా సాగించాలనే అంశాన్ని ఆయన గుర్తుచేశారు.

మరో ఓటమికి సోమిరెడ్డి సిద్ధం

- రాజకీయ సమాధి కట్టేందుకు రెడీగా సర్వేపల్లి ప్రజలు
- మద్యం అక్రమ నిల్వలపై సమగ్ర విచారణ కోరాం
- మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



మాట్లాడుతున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి

నెల్లూరు(దర్గామిట్ట): టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని ఆరోసారి ఓడించేందుకు సర్వేపల్లి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఆయన రాజకీయ జీవితానికి సమాధి కట్టడం తథ్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని డైకస్‌రోడ్డులో గల తన క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. ఎలాంటి సిగ్గు లేకుండా ఆయన అబద్ధాలు చెప్తున్నారని మండిపడ్డారు. గత ఎన్నికల సమయంలో ఎన్నికల కమిషన్ చేర్చిన ఎఫ్ఐఆర్‌లో తన పేరు ఉందని నిరూపించగలరానని ప్రశ్నించారు. టీడీపీ వచ్చాక నమోదు చేశారని చెప్పే దమ్ముందానని సవాల్ విసిరారు. మద్యం దొరికిన రైస్‌మిల్లు యజమానికి, తనకు సంబంధం ఉందని నిరూపించగలరానని ప్రశ్నించారు. ఓటమిని ముందే అంగీకరించిన ఆయన ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. పొదలకూరులో చంద్రబాబు నిర్వహించిన సభకు ఐదు వేల మంది వచ్చారని నిరూపిస్తే తన నామినేషన్‌ను విత్ డ్రా చేసుకుంటానని, ఆ దమ్ము సోమిరెడ్డికి ఉందానని ప్రశ్నించారు.

ఆయన బతుకంతా అవినీతిమయం

సోమిరెడ్డి బతుకంతా అవినీతిమయమని.. ఓటర్లకు డబ్బులు పంచుతున్న ఆయనపై అనర్హత వేటేయాలని సీఈసీకి ఫిర్యాదు చేశామని తెలిపారు. సంస్కారంగా బతకడాన్ని నేర్చుకోవాలని హితవు పలికారు. ఎక్కడో మద్యం దొరికితే దాన్ని కూడా తనకు ఆపాదించడం ఏ పాటిదని ప్రశ్నించారు. తాను ఏమి మాట్లాడాలో కూడా ఆయనే చెప్తున్నారని విమర్శించారు. అభ్యర్థి దొరక్క టికెట్‌ను సోమిరెడ్డికి ఇచ్చామని చంద్రబాబు చెప్పిన అంశాన్ని ప్రస్తావించారు. ఆయన మంత్రిగా ఉన్న సమయంలో గ్రామాల్లో కక్షలతో ఘర్షణలు చోటు చేసుకున్న విషయాన్ని గుర్తుచేశారు. మద్యం అక్రమ నిల్వలపై సమగ్ర విచారణ చేపట్టాలని అధికారులను కోరుతున్నామన్నారు.

పూర్తయిన నామినేషన్ల స్క్రూటీనీ

నెల్లూరు(దర్గామిట్ట): ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పూర్తయింది. నెల్లూరు లోక్‌సభ, ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఆర్వో కార్యాలయాల్లో స్క్రూటినీని రిటర్నింగ్ అధికారులు శుక్రవారం నిర్వహించారు. అనంతరం వివరాలను వారు వెల్లడించారు.

నియోజకవర్గం	దాఖలైన నామినేషన్లు	తిరస్కరణకు గురైనవి	ఆమోదం పొందినవి
నెల్లూరు లోక్‌సభ	21	06	15
సర్వేపల్లి	17	04	13
నెల్లూరు రూరల్	13	01	12
నెల్లూరు సిటీ	26	08	18
కావలి	25	10	15
కందుకూరు	25	01	24
ఉదయగిరి	22	06	16
కోవూరు	28	09	19
ఆత్మకూరు	15	02	13

బాలయ్యా.. ఏందయ్యా..?



బ్యారికేడ్లతో రోడ్డు బ్లాక్

- గంటల తరబడి ట్రంక్‌రోడ్డును బ్లాక్ చేసిన వైనం
- కార్యకర్తలు, అభిమానులతో దురుసుగా ప్రవర్తించిన నారాయణ బృందం
- ప్రధాన రహదారుల్లో బాణసంచా కాల్చివేత
- నిప్పురవ్వలు పడి ప్రజల మండిపాటు

నెల్లూరు సిటీ: టీడీపీ నేత బాలకృష్ణ నగరంలో శుక్రవారం చేపట్టిన ర్యాలీ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. వీఆర్సీ సెంటర్, కనకమహల్, పొగతోటకు వెళ్లే మార్గం, రోడ్లను బ్లాక్ చేసి సభను ఏర్పాటు చేశారు. దాదాపు మూడు గంటల పాటు రోడ్డును మూసేయడంతో ప్రజలు నానా పాట్లు పడ్డారు. నవాబుపేట సెంటర్ నుంచి స్టోన్‌హౌస్‌పేట, ఆత్మకూరు బస్టాండ్ మీదుగా గాంధీబొమ్మ వరకు ఆయన చేపట్టిన ర్యాలీ పుణ్యమానని అసౌకర్యానికి గురయ్యారు. అనంతరం గాంధీబొమ్మ వద్ద సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణకు స్వాగతం పలుకుతూ అభిమానులు, కార్యకర్తలు బాణసంచా కాల్చారు. ఈ క్రమంలో నిప్పురవ్వలు పడటంతో ప్రజలు మండిపడ్డారు. కాగా ర్యాలీలో కోడ్‌ను ఆయన ఉల్లంఘించారు. అధికారులు సైతం ఈ అంశాన్ని పరిశీలిస్తున్నారు.

నారాయణ బృందం దురుసు ప్రవర్తన

సభా ప్రాంగణం వద్ద బాలకృష్ణ అభిమానులు, టీడీపీ కార్యకర్తలపై నారాయణ బృందం దురుసుగా ప్రవర్తించింది. అభిమానులను నియంత్రించే క్రమంలో వారిని తోసేయడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. దీనిపై కార్యకర్తలు అసహనం వ్యక్తం చేశారు. తాము ఎన్నో ఏళ్లుగా బాలకృష్ణ, టీడీపీ అభిమానులమని.. మీరు ఇప్పుడొచ్చి తమపై దురుసుగా ప్రవర్తించడమేమిటని ప్రశ్నించారు.

బై..బై.. బాలయ్య

సభలో బాలకృష్ణ మాట్లాడుతుండగానే ప్రజలు జారుకున్నారు. ర్యాలీ, సభల్లో జనసేన, బీజేపీ జెండాలు కనిపించలేదు. ప్రచార వాహనంలో బాలకృష్ణ, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నారాయణ, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఇతర నేతలు కనీసం జనసేన, బీజేపీ కండువాలను కప్పుకోకపోవడంపై ఆయా పార్టీల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమిలో ఉన్నామని చెప్పుకొంటూ తమకు ఇచ్చే గౌరవం ఇదానని మండిపడ్డారు.

వైఎస్సార్ వాహనమిత్రతో ఎంతో భరోసా



పార్టీలో చేరిన వారితో విజయసాయిరెడ్డి, కృష్ణయ్య తదితరులు



ఆటోడ్రైవర్‌గా అవతారమెత్తి..

- ఆటోడ్రైవర్లను ఆదుకున్న ఏకైక సీఎం జగన్
- సంక్షేమ పథకాలతో ఎంతో లబ్ధి
- వైఎస్సార్‌సీపీ నెల్లూరు లోక్‌సభ అభ్యర్థి విజయసాయిరెడ్డి

నెల్లూరు(దర్గామిట్ట): గడిచిన ఐదేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో పేదలకు ఎంతో లబ్ధి చేకూరిందని.. వాహనమిత్ర ద్వారా ఆటో డ్రైవర్ల కుటుంబాలకు భరోసా కల్పించామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు లోక్‌సభ అభ్యర్థి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. 75 మంది ఆటో డ్రైవర్లతో కలిసి సీఐటీయూ నేత మజ్జిగ మధు రామ్మూర్తి నగర్‌లోని విజయసాయిరెడ్డి కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరారు. విజయసాయిరెడ్డి, రాజ్యసభ సభ్యుడు కృష్ణయ్య, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ సిటీ అభ్యర్థి ఖలీల్ అహ్మద్ సమక్షంలో వీరు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడారు. సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాలుగు నెలలకే ఆటో డ్రైవర్లు, ట్యాక్సీ, మాక్సీ క్యాబ్ డ్రైవర్ల సంక్షేమం కోసం వైఎస్సార్ వాహనమిత్ర పథకాన్ని ప్రవేశపెట్టారని చెప్పారు. ఏటా రూ.పది వేల చొప్పున వీరి బ్యాంక్ ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తోందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన వారు ఈ పథకం ద్వారా ఎక్కువగా లబ్ధి పొందుతున్నారని వివరించారు. వాహనమిత్ర ద్వారా జిల్లాల్లో రూ.6.25 కోట్ల లబ్ధి చేకూరిందని చెప్పారు. తొలుత పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఆటోలతో ర్యాలీని నిర్వహించారు.

వైఎస్సార్‌సీపీలో భారీగా చేరిక

నెల్లూరు(దర్గామిట్ట): నగరంలో టీడీపీ రోజురోజుకూ ఖాళీ అవుతోందని, తమ పార్టీలో చేరే వారి సంఖ్య నానాటికీ ఎక్కువవుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు లోక్‌సభ అభ్యర్థి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సిటీ నియోజకవర్గంలోని టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంబేటి మైకేల్, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా సెక్రటరీ గంగవరపు అశోక్ కుమార్, 51వ డివిజన్ మహిళాధ్యక్షురాలు హేమలత, 48, 51వ డివిజన్లకు చెందిన 90 కుటుంబాలు విజయసాయిరెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరారు. రామ్మూర్తినగర్‌లోని తన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వీరికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడారు. టీడీపీపై ఆ పార్టీ నేతలకే నమ్మకం పోతోందని విమర్శించారు. ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరు సిటీ అభ్యర్థి ఖలీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయండి

- కందుకూరులోని పామూరు రోడ్డులో వేదిక ఏర్పాటు
- వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మధుసూదన్‌యాదవ్



సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న తలశిల రఘురామ్, బుర్రా మధుసూదన్‌యాదవ్

కందుకూరు: ఎన్నికల ప్రచారంలో భాగంగా కందుకూరు పట్టణంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం నిర్వహించనున్న బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్ కోరారు. ఈ మేరకు విలేకరుల సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. తమ పార్టీకి కందుకూరు కంచుకోట అని, తమ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమాన్ని పెద్ద ఎత్తున చేపట్టామని వివరించారు. పట్టణంలోని పామూరు రోడ్డులో బహిరంగ సభను ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహించనున్నారని వెల్లడించారు.

పరిశీలించిన తలశిల

పట్టణంలోని పామూరు రోడ్డులో సీఎం నిర్వహించనున్న బహిరంగ సభ ప్రాంతాన్ని పార్టీ రాష్ట్ర కార్యదర్శి తలశిల రఘురామ్, బుర్రా మధుసూదన్‌యాదవ్ పరిశీలించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలోని హెలిప్యాడ్ వివరాలను తెలుసుకున్నారు. పామూరు రోడ్డులోని ఏరియా హాస్పిటల్ సర్కిల్లో వేదికలను ఖరారు చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు. ఏఎంసీలోని హెలిప్యాడ్ నుంచి నేరుగా బహిరంగ సభా ప్రాంగణానికి సీఎం చేరుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

సోషల్ మీడియాలో వార్

టీడీపీ నెల్లూరు సిటీ నియోజకవర్గంలో వర్గ విభేదాలు తారస్థాయికి చేరుకుంటున్నాయి. ప్యాకేజీలకు ఆశపడి కండువా కప్పుకొంటున్న నేతలతో కలిసి పనిచేసేందుకు ఆ పార్టీ శ్రేణులు ససేమిరా అంటున్నాయి. జెండా మోసిన వారిని కాదని పార్టీలు మారిన వారికి అగ్రతాంబూలమివ్వడంపై రాజుకున్న చిచ్చు చల్లారకపోగా, మరింత భగ్గుమంటోంది.

- టీడీపీలో తారస్థాయికి వర్గ విభేదాలు
- నెల్లూరు సిటీలో దయనీయంగా పరిస్థితి
- దుమారం రేపుతున్న ఫేస్‌బుక్ పోస్టింగ్‌లు
- ప్యాకేజీలతో వలస వచ్చిన నేతల తీరును ఎండగడుతున్న వైనం



సాక్షి ప్రతినిధి, నెల్లూరు: టీడీపీలో నివురుగప్పిన నిప్పులా ఉన్న విభేదాలు సోషల్ మీడియా వేదికగా బయటపడుతున్నాయి. 'కొత్తగా చేరిన వారికి లక్షల్లో గౌరవం కావాలి' అంటూ నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని ఓ టీడీపీ నేత తన ఫేస్‌బుక్ పేజీలో వ్యంగ్యంగా పెట్టిన పోస్ట్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. లక్షలకు అమ్ముడుబోయిన నేతలు పార్టీలో గౌరవం కావాలంటున్నారనే విధంగా పోస్ట్ పెట్టడంతో ప్యాకేజీ నేతల బండారం బయటపడిందనే అంశం ఆ పార్టీలో హాట్‌టాపిక్‌గా మారింది.

నోట్ల కట్టలపైనే నమ్మకం

నెల్లూరు సిటీలో టీడీపీ గ్రాఫ్ నానాటికీ పతనమవుతుండటంతో ఆ పార్టీ అభ్యర్థి నారాయణ నోట్ల కట్టలనే నమ్ముకున్నారు. గత ఎన్నికల అనంతరం ముఖం చాటేసిన ఆయన తాజాగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. తనకు ఓటేస్తే నగరాన్ని అభివృద్ధి చేస్తానంటూ ఆయన చేస్తున్న ప్రచారాన్ని ప్రజలు తిప్పికొడుతున్నారు. కేడర్ సైతం ఆయన్ను నమ్మడంలేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

సొంత టీమ్‌తోనే కార్యకలాపాలు

నేతలను కాదని తన సొంత బృందానికే నారాయణ సై అంటున్నారు. ఎన్ టీమ్, మహిళా శక్తి, యూత్ టీమ్‌లను ఏర్పాటు చేసి వారితోనే ఎన్నికల కార్యకలాపాలను సాగిస్తున్నారు. జీతం కోసం పని చేసే వీరు పెత్తనం చెలాయిస్తుండటంతో జెండా మోసిన వారు దూరమవుతున్నారు. భారీ ప్యాకేజీలతో చోటా నేతలను ఆకర్షిస్తుండటం.. కండువా మార్చిన వెంటనే వారి పెత్తనం అధికమవుతోంది. ఈ పరిణామాల మధ్య పాత.. కొత్త నాయకుల మధ్య పొసగక విభేదాలు తీవ్రమవుతున్నాయి.

భగ్గుమంటున్న శ్రేణులు

ప్యాకేజీ నేతల బండారం బయటపెట్టేలా టీడీపీ తొమ్మిదో డివిజన్ ఇన్‌చార్జి సోదరుడు తన ఫేస్‌బుక్ పేజీలో పెట్టిన పోస్ట్ కలకలం రేపుతోంది. ఇటీవల కొత్త నేత భారీ ప్యాకేజీతో కండువా కప్పుకోవడాన్ని స్థానిక నాయకత్వం జీర్ణించుకోలేకపోతోంది. స్థానికంగా కష్టపడేవారికి కనీస ఖర్చులు సైతం ఇవ్వకుండా వలస నేతలకు పెద్దపీట వేయడంపై భగ్గుమంటున్నారు.

ఫేస్‌బుక్కయ్యారు..

- నగరంలోని తొమ్మిదో డివిజన్లో జనసేన కార్యకర్తలకు లక్షల్లో గౌరవం కావాలంటా.. అది ఎక్కడ అమ్ముతారో పాత టీడీపీ నేతలకు తెలియదు.. కొత్తగా చేరిన వారికే తెలుసు.. అందుకే రాత్రి 10.30కు గౌరవమిచ్చారు.. వీళ్లను నమ్ముకుంటే నెల్లూరు సిటీలో టీడీపీకి కష్టమే'.
- పార్టీలో చేరిన వారందరూ మనకే ఓటేస్తారనుకోవడం అమాయకత్వం.. నెల్లూరు సిటీ ఎటుపోతోంది.. అనే ఈ రెండు పోస్ట్‌లు నెల్లూరు సిటీ నియోజకవర్గంలో హాట్ టాఫిక్‌గా మారాయి. రెండు రోజుల క్రితం ఓ నేత పార్టీలో చేరే సమయంలో జనసేన కార్యకర్తలను తన అనుచరులుగా చూపి పార్టీ కండువాలు వేయించడంపై వ్యంగ్యంగా పోస్ట్ చేశారనే ప్రచారం జరుగుతోంది.

క్లుప్తంగా

జిల్లా వ్యాప్తంగా పోలీసుల తనిఖీలు


కారును తనిఖీ చేస్తున్న ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు

నెల్లూరు(క్రైమ్): నగదు, మద్యం అక్రమ రవాణా కట్టడిలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. గురువారం రాత్రి నుంచి శుక్రవారం వరకు దర్గామిట్ట పోలీసుస్టేషన్ పరిధిలో రూ.88 వేలు, ఏఎస్‌పేటలో రూ.1,02,000 నగదు ఎలాంటి పత్రాలు లేకుండా తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నారు. సర్వేపల్లిలో మూడు కేజీల గంజాయిని పట్టుకున్నారు. ముత్తుకూరులో 16, నెల్లూరులో 10, చేజర్లలో 13, దుత్తలూరులో 10, కొండాపురంలో 10, సెబ్ అధికారులు 400 మద్యం బాటిళ్లను అక్రమంగా తరలిస్తుండగా స్వాధీనం చేసుకుని నిందితులపై కేసులు నమోదు చేశారు. 1,800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి


అవగాహన కల్పిస్తున్న వేదాయపాలెం ఇన్‌స్పెక్టర్ నారాయణ

నెల్లూరు(క్రైమ్): 'ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం' అని పోలీసు అధికారులు వెల్లడించారు. ఎస్పీ కె.ఆరిఫ్ హఫీజ్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఎన్నికల నియమావళిపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాల్లోని ప్రజలతో మమేకమై రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల రక్షణ పోలీసుల బాధ్యతని, ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు, ప్రలోభాలకు లొంగరాదన్నారు. ఎన్నికల వేళ గొడవలు, కొట్లాటలకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు. మద్యం, నగదు అక్రమ రవాణా, పంపిణీ, నిల్వలు, ఇతర ప్రలోభాలకు గురిచేసే వస్తువుల పంపిణీ, ఎన్నికల కోడ్ ఉల్లంఘన తదితరాలపై సీ–విజిల్ యాప్, డయల్ 112 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటామని సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమాల్లో జిల్లాలోని పోలీసు అధికారులందరూ పాల్గొన్నారు.

రిమాండ్ ఖైదీ ఆత్మహత్య

వెంకటాచలం: మండలంలోని చెముడుగుంట వద్దనున్న జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీ శ్రీదుర్గ అలియాస్ లోకేశ్వరి (35) శుక్రవారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. కోవూరులో ఇటీవల భర్తను రోకలి బండతో కొట్టి చంపిన కేసులో శ్రీదుర్గను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. శుక్రవారం బాత్‌రూమ్‌లో ఎగ్జాస్ట్ ఫ్యాన్‌కు ఉరేసుకుని శ్రీదుర్గ ఆత్మహత్య చేసుకుంది. కొద్దిసేపటి తర్వాత చూసిన జైలు సిబ్బంది వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి ఆమెను జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. జైలు అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

కుమారుడి కళ్లెదుటే..

• రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం


పెంచలమ్మ (ఫైల్)

మనుబోలు: తల్లీకొడుకు మోటార్‌బైక్‌పై బయలుదేరారు. ఈ సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కుమారుడి కళ్లెదుటే తల్లి మృతిచెందింది. ఈ ఘటన మండల కేంద్రమైన మనుబోలు బైపాస్‌రోడ్డులోని యాచవరం క్రాస్‌రోడ్డు వద్ద శుక్రవారం రాత్రి జరిగిన జరిగింది. పోలీసుల కథనం మేరకు.. మనుబోలు అరుంధతీయవాడకు చెందిన గంధం పెంచలమ్మ (38) బేల్దారి పనులు చేస్తోంది. చిల్లకూరు మండలం ముత్యాలపాడులోని పుట్టింటికి కొడుకు ఈశ్వర్‌తో కలిసి మోటార్ బైక్‌పై బయలుదేరింది. బైక్ మనుబోలు బైపాస్‌లోని యాచవరం క్రాస్‌రోడ్డు సమీపంలో ఉండగా నెల్లూరు నుంచి చెన్నైకి వెళ్తున్న లారీ మరో లారీని అధిగమించే ప్రయత్నంలో బైక్‌ను వెనుక నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో బైక్‌పై కూర్చొని ఉన్న పెంచలమ్మ తల లారీ చక్రాల కింద నలిగి అక్కడికక్కడే దుర్మరణం చెందింది. ఈశ్వర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్)	: 141
లేయర్ (లైవ్)	: 93
బ్రాయిలర్ చికెన్	: 250
బ్రాయిలర్ స్కిన్‌లెస్	: 280
లేయర్ చికెన్	: 158



నమ్ముకున్న వారికి అండగా ఉంటా

• ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, చిత్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు

అనుమసముద్రంపేట: 'సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆత్మకూరు నియోజకవర్గంలో పలువురు నాయకులు ప్రలోభాలకు గురై టీడీపీలోకి వెళ్లిపోయారు. దీంతో నిజమైన నాయకులే వైఎస్సార్‌సీపీలో ఉన్నారు. నన్ను నమ్ముకున్న వారందరికీ రానున్న రోజుల్లో అండగా ఉంటా' అని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొండమీదకొండూరు, తెల్లపాడు, అనుమసముద్రం, వేల్పులగుంట, కావలియడవల్లి గ్రామాల్లో శుక్రవారం ఆయన ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంట్‌కు తెలుగుదేశం నుంచి పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఇతర పార్టీల్లోని నాయకులకు ప్యాకేజీలు ఇస్తున్నాడన్నారు. ప్రలోభాలకు గురిచేసి టీడీపీలో చేర్చుకుంటున్నారని, ప్రజలు వైఎస్సార్‌సీపీ వెంటే ఉన్నారనే విషయాన్ని ఆయన గుర్తుంచుకోవాలన్నారు. ప్రతిపక్షాలు ఇప్పటికే అనేక హామీలు ఇచ్చాయన్నారు. కానీ జనమంతా జగనన్న మేనిఫెస్టో కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. ఆయన మాట ఇస్తే తప్పక చేస్తారనే నమ్మకం అందరిలో బలంగా ఉందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి మేనిఫెస్టో సిద్ధం చేసి ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. వైఎస్సార్‌సీపీకి మరోసారి అవకాశం ఇస్తే ఐదేళ్లలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది దేశంలోనే మొదటి స్థానంలోకి వెళ్తుందనే నమ్మకం ఉందన్నారు. ప్రతిపక్షం ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తోందన్నారు. వారికి భయపడాల్సిన అవసరం లేదని, అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పందిళ్లపల్లి సుబ్బారెడ్డి, ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ, జేసీఎస్ కన్వీనర్ రమేష్‌రెడ్డి, మండల కో–ఆప్షన్ సభ్యుడు సందాని, కోటిరెడ్డి, జనార్దనరెడ్డి, మాజీ కో–ఆప్షన్ సభ్యుడు రియాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి ఓటడిగే హక్కు లేదు


స్థానికులను పలకరిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

• కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: 'అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేశాడు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటడిగే హక్కు లేదు' అని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. కావలి పట్టణంలోని 30, 28, 27, 20, 24, 21 వార్డుల్లో ఎమ్మెల్యే శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు – నేడు ద్వారా ప్రభుత్వ బడుల రూపురేఖలను జగనన్న మార్చేశారన్నారు. అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడంతో వైఎస్సార్‌సీపీపై నమ్మకం మరింత బలపడిందన్నారు. టీడీపీ అభ్యర్థి అవమానాలు సహించలేక జనసేన నాయకులు వైఎస్సార్‌సీపీ వైపు చూస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ నేతలకు ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. పింఛన్ల పంపిణీని అడ్డుకున్న చంద్రబాబు కొత్తగా డ్రామా మొదలుపెట్టారని ఎమ్మెల్యే మండిపడ్డారు. గతంలో తన మనిషి నిమ్మగడ్డ రమేష్ చేత ఫిర్యాదు చేయించి వలంటీర్లు పింఛన్లు ఇవ్వకుండా అడ్డుకున్నారన్నారు. ఇప్పుడు ఒకటో తేదీనే పెన్షన్లు ఇవ్వాలని ఈసీకి బాబు లేఖ రాయడం విడ్డూరంగా ఉందన్నారు. వలంటీర్ల వల్ల ఉపయోగం లేదని, వారిని తొలగిస్తామని బాబు, పవన్ అన్నారని గుర్తు చేశారు. ఎన్నికలు వచ్చే సరికి వారిని కొనసాగిస్తామని మోసపు మాటలు చెప్పడం వారికే చెల్లిందన్నారు. వలంటీర్లపై లేనిపోని ఆరోపణలు చేసి వారు పింఛన్లు ఇవ్వకుండా చేయడంతో వృద్ధులు బాబుకి శాపనార్థాలు పెడుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కనమర్లపూడి వెంకటనారాయణ, పవిత్రన్, నున్నా మురళి, అమరా శ్రీనివాసులు, కలికి శ్రీనివాసులురెడ్డి, విన్సెంట్, రంతుల్లా, అన్నపూర్ణ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మోసం చేయడమే చంద్రబాబుకు తెలుసు

• వైఎస్సార్‌సీపీ ఉదయగిరి అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి


మహిళలతో మాట్లాడుతున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

కొండాపురం: 'ప్రజలను మోసం చేయడమే చంద్రబాబుకు తెలుసు. పేదలకు సంక్షేమ పథకాలు అందాలాంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావాలి' అని వైఎస్సార్‌సీపీ ఉదయగిరి అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని గొట్టిగుండాలపాళెం, ఉప్పలూరు పంచాయతీల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు చేసిన అరాచకాలను ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలంటూ ప్రచారం చేస్తున్నారని ఆయనన్ను నమ్మవద్దన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వస్తేనే ఎలాంటి కమిటీలు లేకుండా పథకాలు లబ్ధిదారులకు సులువుగా అందుతాయన్నారు. ఉదయగిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిమిలి రవీంద్ర, సచివాలయ కన్వీనర్ యాదవ నరసింహారావు, మాజీ మండల కన్వీనర్ చిమిలి రాజేంద్రప్రసాద్, గొట్టిగుండాల ఎంపీటీసీ వేమిరెడ్డి మల్లికార్జునరెడ్డి, నాయకులు రమణయ్య, తిమ్మారెడ్డి రమణారెడ్డి, ఉప్పలూరు ఉమ, వడ్లమూడి వెంకటేశ్వర్లు తదితదిరులు పాల్గొన్నారు.

ఆదాల సమక్షంలో 60 కుటుంబాల చేరిక


వైఎస్సార్‌సీపీ కండువా కప్పుతున్న రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు సిటీ: రూరల్ మండలంలోని సౌత్‌మోపూరులోని మొగళ్లపాళేనికి చెందిన 60 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ నెల్లూరు రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం పార్టీలో చేరాయి. మినీబైపాస్‌రోడ్డులోని కార్యాలయంలో వారికి ఆదాల పార్టీ కండువాలు కప్పారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి, మేయర్ స్రవంతి, నాయకులు వేమిరెడ్డి అశోక్‌రెడ్డి, రవీంద్ర, విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, హరిబాబు యాదవ్, లంక రామశివారెడ్డి, మల్లు సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షలకు 695 మంది గైర్హాజరు

వెంకటాచలం: విక్రమ సింహపురి యూనివర్సిటీ పరిధిలోని అనుబంధ కళాశాలల్లో శుక్రవారం నిర్వహించిన డిగ్రీ పరీక్షల్లో ఆరుగురు విద్యార్థులను డిబార్ అయ్యారని వర్సిటీ పరీక్షల నిర్వహణాధికారిణి డాక్టర్ మధుమతి తెలిపారు. ఉదయం నిర్వహించిన ఐదు, ఆరో సెమిస్టర్ పరీక్షలకు 5,797 మందికి గానూ 5,387 మంది హాజరయ్యారు. 410 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఈ పరీక్షల్లోనే ఆరుగురు విద్యార్థులను డిబార్ చేశారు. మధ్యాహ్నం నిర్వహించిన నాలుగో సెమిస్టర్ పరీక్షలకు 4.586 మంది విద్యార్థులకు గానూ 4,301 మంది హాజరై 285 మంది గైర్హాజరయ్యారు.

వైఎస్సార్‌సీపీకే వాణిజ్య వర్గాల మద్దతు

• సన్నపురెడ్డి పెంచలరెడ్డి


మాట్లాడుతున్న పెంచలరెడ్డి, చిత్రంలో వాణిజ్య సంఘాల నేతలు

నెల్లూరు(బృందావనం): 'వాణిజ్య వర్గాలు వైఎస్సార్‌సీపీకే మద్దతుగా ఉన్నాయి. రాష్ట్రం మరింత పురోభివృద్ధిని సాధించాలంటే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉంది' అని ఆంధ్రప్రదేశ్ ఎడిబుల్ ఆయిల్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ నగరాధ్యక్షుడు సన్నపురెడ్డి పెంచలరెడి అన్నారు. వాణిజ్య వర్గాల ప్రతినిధులు, సంఘాల నేతలతో కలిసి శుక్రవారం నెల్లూరు రేబాలవారి వీధిలోని అసోసియేషన్ కార్యాలయంతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు వ్యాపార వర్గాలకు వైఎస్సార్ ఎంతో అండగా నిలిచారన్నారు. నేడు ఆయన తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి అన్ని విధాలా భరోసా కల్పించినట్లు చెప్పారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను నమ్మొద్దని కోరారు. వ్యవసాయ, పారిశ్రామిక, విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి తదితర రంగాల్లో సాధించిన ప్రగతిని వివరించారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సింహపురి వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీరాం సురేష్ మాట్లాడుతూ వ్యాపారులకు మేలు చేసిన ప్రభుత్వం కావడంతో తాము జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని నిర్ణయించామన్నారు. సింహపురి శ్రీవాసవి కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మంచికంటి శ్రీనివాసులు మాట్లాడుతూ కరోనా సమయంలో కిరాణా మర్చంట్స్‌కు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పన్నుల రాయితీలిచ్చి ఆదుకుందన్నారు. ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.25 లక్షలకు పెంచడం ద్వారా జగన్ ప్రజలకు ఆరోగ్య భరోసా కల్పించారన్నారు. ఆయనకు కృతజ్ఞతగా రానున్న ఎన్నికల్లో నగరంలో వాణిజ్య వర్గాలు వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. సింహపురి చాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వ్యాపారులకు అండగా నిలిచిందన్నారు. సింహపురి డాల్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుంకు మనోహర్ మాట్లాడుతూ తామంతా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వెంటే ఉంటామన్నారు.

కోవూరు ప్రజలకు ప్రసన్నపైనే అభిమానం


మాట్లాడుతున్న మస్తాన్‌రావు, చిత్రంలో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

• రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: 'టీడీపీ అభ్యర్థి ప్రశాంతిరెడ్డి డబ్బుతో ఓట్లు కొనాలని చూస్తున్నారు. కానీ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపైనే అభిమానం ఉంది' అని రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు అన్నారు. మండలంలోని నాగమాంబపురంలో శుక్రవారం ఆయన ఎమ్మెల్యే ప్రసన్నతో కలిసి ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో 11 సార్లు నల్లపరెడ్డి కుటుంబం పోటీ చేస్తే తొమ్మిదిసార్లు ప్రజలు ఆదరించారన్నారు. ఇక్కడి ప్రజలు విజ్ఞత కలిగిన వారన్నారు. టీడీపీ కుట్రలను తిప్పికొడతారన్నారు. గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులకు తోడ్పాటు అందిస్తానని వివరించారు. నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి ప్రసన్నని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

పేదలకు, పెత్తందారులకు మధ్య పోటీ

ప్రసన్న మాట్లాడుతూ ఎన్నికల్లో పేదలకు, పెత్తందారులకు మధ్య పోటీ జరుగుతోందన్నారు. నియోజకవర్గంపై కనీస అవగాహన లేని ప్రశాంతిరెడ్డి ఏదేదో మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని చూసి టీడీపీకి భయం పట్టుకుందన్నారు. కేవలం నాగమాంబపురంలో డీబీటీ, నాన్ డీబీటీ కింద రూ.15.67 కోట్ల మేర లబ్ధిదారులకు మేలు జరిగిందన్నారు. గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, రోడ్లు తదితరాల నిర్మాణానికి రూ.కోట్లు వెచ్చించినట్లు చెప్పారు. గత టీడీపీ పాలనకు, వైఎస్సార్‌సీపీ పాలనకు బేరీజు వేసుకుని ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు మల్లికార్జునరెడ్డి, చెర్లో సతీష్‌రెడ్డి, సచివాలయాల కన్వీనర్ మోర్ల మురళి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిమ్మధరలు (కిలో)



పెద్దవి	: రూ.110
సన్నవి	: రూ.90
పండ్లు	: రూ.80

WALK - IN - INTERVIEW
NALANDA GROUP OF SCHOOLS, KAVALI, NELLORE, ONGOLE
WANTED TEACHERS
WANTED Prinicipals, Vice Principals, Teachers for Primary and High School for all subjects, Male and Female Wardens.
INTERVIEW Attend the interview with your Original Certificates on 28 and 29th of this month. Good Salaries, Food and Accomodation will be provided for Non - locals
VENUE NALANDA EM High School, Gayathri Nagar, Kavali
Timings 09:00 am to 12:30 pm
Contact 87900 27909, 91210 24992

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ 10th, Inter, Advanced Supplementary & Betterment Coaching (All Subjects). Pass Guaranty. Contact: 93819 69226. [NA-6376]

DIRECT FINAL YEAR

■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular/lateral entry. 9381287629 [T-2040]

■ డైరెక్ట్ 10th ఒకే సం॥లో ఇంటర్, B.Tech, M.Tech, MBA, MCA, M.Sc, M.Com, MA, MLisc, BCA, BBA, B.Sc, BA, B.Com, BLisc, B.VOC, M.VOC, RIPS, Nellore @ 80080 10144. [NA-5352]

REAL ESTATE

FLAT FOR SALE

■ నూతనముగానిర్మించిన Appartment నందు 100% వాస్తుతో 1550 Sft., 3BHK Flats అమ్మబడును. అల్లీపురం, నెల్లూరు. ఫోన్ : 92464 33376, 89198 76086 [V- 2490]

■ నెల్లూరుటౌన్,చిల్డ్రన్స్‌పార్క్,జగదీష్‌నగర్ 4వ వీధిలో మెయిన్‌రోడ్డు దగ్గరగా లగ్జరీ క్రొత్త అపార్ట్‌మెంట్ 3350చ॥అడుగుల ఈస్ట్ ఫేస్ ఫ్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర: 9573475089, 9440615433. [N-1246152]

FOR SALE

■ నెల్లూరు నగరంలో మెడికవర్ హాస్పిటల్ సమీపంలో 4 సంవత్సరముల 2 నెలల లీజు అగ్రిమెంట్ మిగిలి ఉన్న హోటల్ అమ్మకమునకు కలదు. సంప్ర: అనీల్, సెల్: 95428 37623. [NA-11060]

LAND FOR SALE

■ నెల్లూరుజిల్లా, సైదాపురం(మం) అనంతమడుగు గ్రామం. మంచి రెవెన్యూ రికార్డ్, సారవంతమైన భూమి, మంచి నీటి వసతి కల్గిన 37 ఎకరముల పొలంఅమ్మబడును.9948545299,9908361570. [N-1249316]

SHOP FOR SALE

■ నెల్లూరు పడుగుపాడులో 4 షాపులు 40 లక్షలు అమ్మకానికి సిద్ధముగా ఉన్నవి. వివరములకు సంప్రదించండి: 91544 60072, 99481 35809. [N-1249295]

PLOT FOR SALE

■ కోవూరు మైథిలీ సినిమాహాల్ ఎదురుగా ఉండే కోనేటి కయ్యల వీధిలో ఈశాన్యం దారి గల 55 అంకణముల ఖాళీ స్థలం అమ్మబడును. సంప్ర: 99638 53029, 98850 86903. [N-1246002]

■ గేటెడ్ కమ్యూనిటీ NUDA అప్రూవ్డ్ ప్లాట్లు 60 మరియు 40 అడుగుల రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి, క్లబ్‌హౌస్ & బ్యాంకులోన్ సౌకర్యముతో అమ్మకమునకు కలవు. సంప్ర: 92464 61699. [NA-563]

RENT / LEASE

■ ధనలక్ష్మీపురం KGK కళ్యాణ మండపం ఎదురు వీధిలో 20 ఫ్లాట్‌లు గల 5ఫ్లోర్లు అపార్టుమెంట్ పూర్తిగా లీజు లేక అమ్మబడును. సంప్రదించండి:9948156655,7981314723. [NA-11059]

TO-LET

■ నెల్లూరు, మినిబైపాస్ రోడ్‌లో GPR కళ్యాణ మండపం ప్రక్కన కమర్షియల్, షాపులు బాడుగకు ఇవ్వబడును. వివరములకు సంప్రదించండి:9010559955, 7780759001. [NA-11057]

■ నెల్లూరు టెక్కెమిట్ట, 3వ వీధిలో దారుసాలాం అపార్టుమెంట్ నందు 2BHK ఫ్లాట్స్ అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. వివరములకు సంప్రదించండి:7794923047,9704104292. [NA-23376]

WANTED

■ Wanted Married female Telecallers for Banking Process. Nellore. fixed Salary : 12500 to 15000. No Targets. Further Details Contact : 91333 13939. [N-1260008]

■ Job Vacancy : Sales Executive - Male. 1-2 years experience. Good Communication Skills. Further Details Contact : 70134 69542. [NA-23375]

■ Urgently Required Female Telecallers for HDFC Bank in Nellore. Immediately. Contact: 73960 97045. [NA-6379]

■ Wanted Bank Field Verification Executives : Nellore, Muthukur, Gudur, Naidupeta, Tada. Contact: 72888 03402, 79818 01911. [NA-11064]

■ Wanted Teachers 1 - 10 Classes Hindi, English, Maths, Science, Social, Computers. Sadhana School, BV Nagar, Nellore. Contact : 81430 00001. [NA-11065]

■ Lotus Hospital. India Pvt.Ltd Calling for Requirment Teaching. Non Teaching Staff. Purpose of School & College & Nursing. Interview Date : 27.4.24, 10am. Contact: 85003 26817. [NA-11066]

■ Wanted Male Marketing staff age limit 25 to 45, Female Hostel incharges and Tele callers age limit 21 to 45years. qualification any degree salary negotiable. location: Nellore. Contact: 9248733309 [G-5282]

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ 3500/- మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సప్ చేయగలరు. 90596 63584, 95026 15217 [M-1185050]

■ నెల్లూరు,KVRపెట్రోల్‌బంకు దగ్గర Seasons Inn హోటల్‌లో పని చేయుటకు ఎలక్ట్రీషియన్ కం ACమెకానిక్, హౌస్ కీపింగ్ బాయ్స్, స్టీవార్డ్‌లు, రిసెప్షనిస్ట్,GRE,బెల్‌బాయ్‌కావలెను.7659061115. [N-1246225]

■ నెల్లూరు టౌన్‌లో ఏజెన్సీ నందు పని చేయుటకు ఆటో డ్రైవర్లు, డెలివరి బాయ్స్ కావలెను. 10Hrs డ్యూటీ. వివరములకు సంప్రదించండి: 97012 22267, 98660 10664. [NA-23377]

■ మీ జీతం సరిపోవడం లేదా, ఐతే మీ కోసం SBI అనుసంధాన సంస్థ వారి గొప్ప అవకాశం. జీతం: 10–30వేలు. వివరములకు సంప్రదించండి: 72071 23845, 63013 68886. [NA-6381]

■ నెల్లూరు బోసుబొమ్మ దగ్గర గల IOC పెట్రోల్ బంకులో (రోజు మార్చి రోజు) 24గంటల డ్యూటీ చేయుటకు యువకులు, డే డ్యూటీకి యువతి, యువకులు కావలెను. సంప్ర: 95501 89885. [NA-6380]

■ MF రెస్టారెంట్లో సప్లయర్స్–6, కంపెనీలో పని చేయుటకు–10, డ్రైవర్–1, కంప్యూటర్ ఆపరేటర్, లేడీ టెలికాలర్స్, టైలర్. Vasus జాబ్స్, VRC నెల్లూరు. సంప్రదించండి : 90006 01173. [NA-11063]

■ నెల్లూరు మాగుంట లేఅవుట్‌లోని క్లాసిక్ మార్కెటింగ్ టైల్స్ & శానిటరీ వేర్ షోరూంలో వర్క్ చేయుటకు యువతి/యువకులు & డెలివరీ బాయ్స్ కావలెను. Qlf: ఇంటర్, డిగ్రీ.Ph: 94912 71139. [NA-23312]

■ నెల్లూరు, హరనాథపురం మెయిన్‌రోడ్‌లో AMR పెట్రోల్ బంక నందు డే & నైట్ షిఫ్ట్‌లో పని చేయుటకు యువతి,యువకులు&ఎయిర్ బాయ్స్ కావలెను. సంప్ర: 8985264143, 9494797343. [NA-6375]

■ శ్రీ మ్యారేజ్ కన్సల్టెన్సీ నందు పని చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. అడ్రస్: కొండాయపాళెం గేట్ ఎదురువీధి, నెల్లూరు. వివరములకు సంప్రదించండి: 88855 67277, 89850 48177. [NA-6369]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్సను చూసుకోనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9160900024/ 9640400073 [HA-51]

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15000-40000, ఫ్రీ రూమ్+భోజనం. Hyd. Ph:7995365999 [HA-70]

■ నెల్లూరు మూలాపేట ఇరుగాలమ్మగుడి దగ్గర గల BBR ఆయిల్ పెట్రోల్ బంక్ నందు పని చేయుటకు పంప్ బాయ్స్ & ఎయిర్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. జీతం: 13,000/-. వివరములకు సంప్రదించండి: 98869 06803, 97053 69552. [N-1249297]

■ ప్రముఖ లైఫ్ ఇన్సూరెన్స్ కం.లి.నెల్లూరు అడ్వైజర్స్ (Off Roll), అసోసియేట్ మేనేజర్స్ (On Roll) కావలెను. జీతం: 10,000–30,000. ఇన్సెంటివ్ రూ.1,00,000 –2,00,000. అర్హత:SSC ఆపైన. వయస్సు30సం॥–65సం॥.సంప్ర:91216 80634. [N-755458]

■ ఆదిత్య బిర్లా గ్రూపు నందు పని చేయుటకు అడ్వైజర్స్, టీమ్ లీడర్స్ కావలెను. Qlf : SSC & ఆపైన స్త్రీ / పు, రిటైర్డ్ ఉద్యోగులు, గృహిణులు, టీచర్స్, బిజినెస్ పర్సన్స్. జీ : 20K + Incentives+విదేశీయానం. మేనేజర్ : 77997 77499. [NA-11067]

■ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్. నెల్లూరు జిల్లాలో పని చేయుటకు MBA/డిగ్రీ అర్హత కల్గిన 29సం॥లోపు గల యువకులు కావలెను. జీతం: 17000+ ఇన్సెంటివ్ +టూ వీలర్ మస్ట్. Ph:9676909605. datta.praveen@shriramfinance.me. [NA-644]

■ నెల్లూరు జిల్లా, ముత్తుకూరు దగ్గర, ప్రముఖ ఇండస్ట్రీ నందు పని చేయుటకు అనుభవం గల సెక్యూరిటీ స్టాఫ్ కావలెను. సెక్యూరిటీ గార్డ్స్– అర్హత: 10th- 8గం॥ల డ్యూటీ, ఎత్తు: 5'7", జీతం: 17,500/- మరియు బాడీగార్డ్స్–8గం॥ డ్యూటీ, ఎత్తు:5'10", జీతం: 24,000/-. ఉచిత వసతికలదు.సంప్ర:7799927624,7799927609. [NA-6378]

■ నలంద గ్రూప్స్ ఆఫ్ స్కూల్స్ కావలి, నెల్లూరు ఒంగోలు నందు ప్రీ ప్రైమరీ, ప్రైమరీ, హైస్కూలు నందు బోధించుటకు అనుభవం ఉన్న టీచర్లు, ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, వార్డెన్స్, కారు, బస్సు డ్రైవర్లు కావలెను. మంచి జీతం. ఉచిత భోజన వసతి కల్పించబడును. ఇంటర్వ్యూ తేది: 28.04.2024 & 29.04.2024 న. సమయం : ఉ॥ 9.00 to గం॥ 12 గం॥కు. పూర్తి బయోడేటాతో సంప్ర: నలంద E.M. హైస్కూల్, గాయత్రినగర్, కావలి, సెల్ : 91210 24992, 87900 27909. [N-1249298]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.